రిజిస్ట్రేషన్ నెం: E-69, అహ్మద్ నగర్,
**శ్రీ సాయి బాబా సంస్థాన్ ట్రస్ట్, శిరిడీ,**
శిరిడీ పోస్ట్: - 423109, రహతా తాలుకా, ఆహ్మద్‌నగర్ జిల్లా., మహారాష్ట్ర, (ఇండియా)
టెలిఫోన్: +91 2423 258500, ఫ్యాక్స్: +91 2423 258770టెలిగ్రామ్: సాయినాథ్, శిరిడీ,

# జనహితార్థం జారీ

**తేది: 28-02-2021**

**ప్రస్తావన:** మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలో మాదిరి, అహ్మద్‌నగర్ జిల్లాలోని ఉత్తర భాగంలోనున్న రహతా తాలూకాలోని శిరిడీలో వేసవికాలలంలో వచ్చే మార్చి, ఏప్రిల్ మరియు మే నెలలలో ఎండలు సుమారు 38 డిగ్రీల సెల్సియస్ నుండి 50 డిగ్రీల సెల్సియస్ వరకు రికార్డు అవుతుందనేది గత కొన్ని సంవత్సరాల అనుభవం ద్వారా తెలుసుకున్న విషయం!

శ్రీ సాయిబాబా యొక్క దర్శనానికై వచ్చే భావిక భక్తులకు ఈ విపరీతమైన ఎండ వేడిమి వలన విపరీత పరిణామాలు సంభవించిన ఘటనలు ఇంతకు మునుపు చోటుచేసుకున్నాయి.

ప్రస్తుత పరిస్థితిలో కోవిడ్-19 యొక్క నేపథ్యంలో దర్శన వవ్యస్థకు సంబంధించి మార్గదర్శక సూచనలను విడుదల చేయడం జరిగింది. తధానుగుణంగా జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, అహ్మద్‌నగర్‌గారి ఆదేశం సంఖ్య: 2.3 డెస్క్ 9B1/465/2021, ఆదేశాన్ని అనుసరించి కొన్ని రోజులు రాత్రి వేళల్లో జన సంచారంపై నిషిద్ధం విధించడం జరిగింది.

ఆ పరిణామాన్ని అనుసరించి సంస్థాన్ కూడా ఒక ప్రకటన ఆదేశ సంఖ్య S.S.S / వషీ/సంకర్షణ్/ 3685/2021, తేదీ : 23-02-2021న విడుదల చేస్తూ అందుకు అనుగుణంగా శ్రీ సాయి మందిరంలో దర్శన వ్యవస్థకు సంబంధించి ఈ క్రింది మార్పులు చేయడం జరిగింది.

1. ప్రతిరోజు దర్శన సమయం ఉదయం 06.00 గం॥ల నుండి రాత్రి 09.00 గం॥ల వరకు ఉంటుంది.
2. తెల్లవారుఝామున కాకడ ఆరతి మరియు రాత్రి వేళలోని శేజ్ ఆరతి సమయంలో భక్తులకు ప్రవేశం లేదు.
3. గురువారం జరిగే పల్లకీ ఉత్సవం కూడా ప్రస్తుత నేపథ్యంలో ఆపివేయడమైనది.
4. గత అనుభవాలను పరిశీలించి గురువారం, శనివారం మరియు ఆదివారం మరియు అదే విధంగా సార్వజనీక శెలవులు, పండగ రోజులలో ఏ విధమైన అన్‌లైన్ బుకింగ్ లేదా ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా శిరిడీ

వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటోంది. అందువలన సంస్థాన్ యొక్క ఉచిత దర్శన పాస్‌లను ఇచ్చే కేంద్రం వద్ద మరియు పెయిడ్ పాస్‌లు ఇచ్చే కేంద్రం వద్ద అధిక సంఖ్యలో జనసమ్మర్ధం ఏర్పడటం జరుగుతుంది. ఆ పాసులను పొందే సమయంలో భక్తులు ఏ విధమైన కోవిడ్ -19 మార్గదర్శకాలను పాటించడం జరగడం లేదు. అందువలన కోవిడ్ విస్తరణా భయాన్ని దృష్టిలో ఉంచుకొని గురువారం, శనివారం, మరియు ఆదివారం, అదే విధంగా సెలవులు మరియు పండుగ రోజులలో బయోమెట్రిక్ పాసులను జారే చేసే కేంద్రాలను మూసివేసే నిర్ణయాన్ని ఇంతకు ముందే ప్రకటించడం జరిగింది.

ఆ విధమైన ప్రకటనలను వెలువరించినప్పటికీ శిరిడీ వచ్చే భక్తుల ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ లేదా ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడం కానీ లేదా కోవిడ్-19 మార్గదర్శకాలను పాటించండం కానీ జరుగుతున్నట్లుగా కనిపించడం లేదా. అదే విధంగా మధ్యాహ్న ఆరతి మరియు ధూప్ ఆరతి (సంధ్య ఆరతి) పాసులను కూడా అపివేయవలసి వస్తుంది. తత్ఫలితంగా భక్తులు పాసులను జారీ చేసే కేంద్రాల వద్ద పాసులను పొందడానికి ఎండలో వేచిచూడవలసి వస్తుందనేది వాస్తవం!

పసార మధ్యామాల ద్వారా (ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా) ఇందుకు సంబంధించిన సమాచారాన్ని విశేషంగా ప్రసారం చేయడం జరిగింది. కోవిడ్ -19 మార్గదర్శక సూచన మరియు వేసవి కాల పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, అందరికి ఉపయోగకరమైన రీతిలో భక్తులు తధానుగుణంగా ఏర్పాట్లు చేసుకోవడం ఆవశ్యకం! తత్ఫలితంగా పాస్ విచారణ కేంద్రాలను తెరచి ఉంచడం సంస్థాన్ కమీటికీ వీలవుతుందని గమనించవలసినదిగా మనవి!

అందుకోసం క్రింద చెప్పబడిన విధంగా పాసులను జారీ చేసే విధానంలో మార్పులు చేయడమైనది.

**ప్రస్తుతం నిర్వహణలో ఉన్న సంస్థాన్ యొక్క పాసుల జారీ కేంద్రాలు....**

1. శ్రీరామ్ పార్కింగ్ స్థలంలోనున్న ఫ్రీ పాస్ / ఉచిత దర్శనం పాసుల విచారణ కేంద్రం.

2. పెయిడ్ పాస్ విచారణ కేంద్రం (దర్శన గేటు సంఖ్య 1)

3. క్రింద పేర్కొనబడిన సంస్థాన్ కేంద్రాలలో పెయిడ్ మరియు ఉచిత పాస్‌లు ఇవ్వడం జరుగుతుంది.

   i. ద్వారావతి భక్తనివాస్

   ii. 500 రూములు (సాయిబాబా భక్త నివాసస్థాన్)

   iii.1000 రూములు (సాయి ఆశ్రమం భక్త నివాసస్థాన్)

   iv. బస్టాండ్‌లోనున్న పాసుల విచారణ కేంద్రాలు

1. పైన పేర్కొన్న సర్వ ప్రదేశాలలో నిర్వహణలోనున్న కేంద్రాలలో ఉదయం 5:30 గం॥ల నుండి 11:30 వరకు

మరియు మధ్యాహ్నం 04:00 గం॥ల నుండి రాత్రి 9:00 గం॥ల వరకు దర్శన పాసులను జారీ చేయడం జరిగింది. ఆదేవిధంగా ఉదయం 11:00 గం॥ల నుండి మధ్యాహ్నం 04:00 గం॥ల వరకు ఎండవేడిమి కారణంగా మూసివేయడం జరుగుతుంది.

2. వేసవి కాలంలో భక్తులు పైన పేర్కొన్న నిర్ణీత సమయంలో సదరు కేంద్రాల వద్ద ఉచిత మరియు పెయిడ్ పాస్‌లను ఆ రోజు మరియు మరుసటి రోజు కోసం పొందవచ్చు. అంటే దర్శన పాసులు పొందే రోజు ఉపలబ్ధతను అనుసరించి ప్రాధాన్యతా క్రమంలో జరీచేయడం జరుగుతుంది. అదే విధంగా ఉపలబ్ధతను అనుసరించి భక్తులయొక్క సౌకర్యాన్ని అనుసరించి పాసులను జారీ చేయడం కూడా జరుగుతుంది. క్లుప్తంగా చేప్పాలంటే ఆన్‌లైల్ దర్శన కోటాలోనున్న పాసులను రోజాంతా ఉపలబ్ధతను అనుసరించి జారీ చేయడం జరుగుతుంది. పాసులను పొందిన భక్తులు నిర్ణీత సమయాలలో పెయిడ్ పాస్/ఉచితపాస్ క్యూ లైన్లలో 5 నుండి 15 నిమిషాల ముందు నిలబడవలసి వస్తుంది. నిర్ణీత సమయం తరువాత వచ్చిన భక్తులను అనుమతించడం జరగదు.

3. పైన పేర్కొన్న సర్వ ప్రదేశాలలో ఉన్నటువంటి పెయిడ్ మరియు ఉచిత పాస్‌ల విచారణ కేంద్రాలు, జనసంపర్క కార్యలయం (పి.ఆర్.ఓ) దగ్గరనున్న పెయిడ్ పాస్‌ల విచారణ కేంద్రం, అదే విధంగా శ్రీ రామ్ పార్కింగ్ స్థలంలో నున్న ఉచిత పాస్ విచారణ కేంద్రం ఉదయం 11:30 ని॥ల నుండి మధ్యాహ్నం 4:00 గం॥ల వరకు మూసి ఉంచడం వలన, వేసవి కాలంలో ఉచిత మరియు పెయిడ్ పాసులు www.online.sai.org.in అనే వెబ్‌సైట్‌లో ఉపలబ్ధంగాఉంటాయి.

4. వేసవి కాలంలో ఉదయం 11:30 ని॥ల నుండి మధ్యాహ్నం 4:00 గం॥ల వరకు దర్శన పాసు వ్యవస్థ మూసి వేసి ఉండటం వలన, సామాన్య భక్తుల కోసం తత్కాల్ ఆన్‌లైన్ పాస్ (ఉచిత మరియు పెయిడ్ పాస్‌లను) ఉపలబ్ధంగా ఉంచడం కోసమై సంస్థాన్ ద్వారా క్రింద పేర్కొనబడిన సౌలభ్య కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.

   ఎ) సాయిబాబా భక్తనివాస్ (500 రూమ్ వెయిటింగ్ హాల్)

   బి) సాయి ఆశ్రమ భక్తనివాస్ (1000 రూములు)

   సి) ద్వారావతి భక్తనివాస్ పార్కింగ్ (భవనం క్రింద)

5. భక్తుల కోసం తత్కాల్ ఆన్‌లైన్ పాసులను (పెయిడ్/ఉచితం) వేసవికాలంలో ఉపలబ్ధంగా ఉంచడానికి www.online.sai.org.in వెబ్‌సైట్‌లో ఉదయం ఉదయం 11:30 ని॥ల నుండి మధ్యాహ్నం 4:00 గం॥ల వరకు కేవలం ఆ రోజుకి మాత్రమే ఉపలబ్ధంగా ఉంటాయి.

## ముఖ్యమైన సూచన:

1. సదరు ఆన్‌లైన్ బుకింగ్ కేవలం ఆరోజే తత్కాల్ ఆన్‌లైన్ దర్శనం యొక్క ఫ్రీ/పెయిడ్ పాసులను ఉదయం 6:00 గం॥ల నుండి మధ్యాహ్నం 4:00 గం॥ల వరకు (కోటా ఉపలబ్ధంగా ఉన్న మేరకు) జారీ చేయడం జరుగుతుంది. ఆ పాసు కేవలం ఆ రోజుకు మాత్రమే చెల్లుతుంది.

2. తత్కాల్ ఆన్‌లైన్ (ఫ్రీ/పెయిడ్) దర్శన పాసులను కేవలం ప్రత్యేకించి ఒక రోజు ఉపలబ్ధంగా ఉంచడం జరుగుతుంది. కనుక రోజువారీ ఆన్‌లైన్‌కోటాలో ఎటువంటి మార్పులు చేయడం జరగదు.

3. తత్కాల్ ఆన్‌లైన్ పాసులు పొందదానికి భక్తులు www.online.sai.org.in అనే వెబ్‌సైట్‌లో ఫోటో ఐ.డి.ని ఉ పయోగించి రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆలా రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారికి కేవలం రెండు దర్శన పాసులను జారీ చేయడం జరుగుతుంది. దర్శన సమయంలో ఐ.డి. కార్డును తప్పనిసరిగా చూపించవలసి ఉంటుంది.

**కాన్హూ రాజ్ భగాటే** (ఐ.ఏ.ఏస్)<br>
ముఖ్య కార్యనిర్వాహణాధికారి,<br>
శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, శిరిడీ.

**సమాచారం కోసం:**

**ఆనరబుల్ ప్రిన్సిపల్ సెక్రటరీ,**<br>
డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా & జస్టిస్ మంత్రిత్వశాఖ, ముంబై

**ఆనరబుల్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్**

**ఆనరబుల్ ఛైర్మన్ / ఆనరబుల్ మెంబర్ అడ్‌హక్ కమీటీ**

**ఆనరబుల్ యం.పి., ఆనరబుల్ యం.ఎల్.ఏ.** (అహ్మద్‌నగర్ జిల్లా)

**మేయర్,** శిరిడీ నగర్ పంచాయతీ, శిరిడీ